క్లుప్తంగా

అన్నదానానికి రూ.1,00,116 విరాళం



పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నిర్వహించనున్న అన్నదాన పథకానికి బుధవారం భక్తుడు రూ.1,00,116 విరాళం అందజేసినట్లు ఆలయ ఈఓ మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ రావుల అరవింద్ రెడ్డి, శ్వేత దంపతులు ఆలయంలో త్వరలో నిర్వహించనున్న అన్నదాన పథకానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య,అర్చకులు డీవీఆర్‌శర్మ, అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



రఘునాథపల్లి: రఘునాథపల్లి తహసీల్దార్‌గా ఎండీ మోహిన్‌ముజ్తాబా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసే తహసీల్దార్ పురం యుగంధర్ పదవీ విరమణ పొందగా ఆయన స్థానంలో పదోన్నతిపై మోహిన్‌ముజ్తాబా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న రెవిన్యూ సమస్యలపై నేరుగా సంప్రదిస్తే పరిష్కరిస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌ను నాయబ్ తహసీల్దార్ విమల, సీనియర్ అసిస్టెంట్ కొలిపాక శ్రీకాంత్, ఎంఆర్ఐ శరత్‌చంద్ర, ఏఆర్ఐ శ్రీనివాస్‌రావు, సర్వేయర్ మహేందర్, ఏఎస్ఓ శ్రవంతి, జూనియర్ అసిస్టెంట్లు మల్లేష్, శారద, అనిత, విక్రమ్, నరేందర్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చిన్నారిపై కోతుల దాడి



కోతుల దాడిలో గాయపడిన సాన్వి

దేవరుప్పుల : ఇటీవల కుక్కల బెడద తీవ్రతరం కావడంతో పంచాయతీ సిబ్బంది కొంతమేరకు నివారించగలిగారు. కానీ, కోతుల బెడద పెరిగి చిన్నాపెద్ద తేడా లేకుండా దాడులకు పాల్పడి తీవ్రగాయాల పాలు చేస్తున్నాయి. మండల కేంద్రానికి చెందిన బోనగిరి సుగుణమ్మపై దాడిచేసిన తరుణంలోనే బుధవారం కామారెడ్డి గూడెం పరిధిలో ప్లైవుడ్ దుకాణ యజమాని మారోజు నరేష్,రేఖ దంపతుల కూతురు సాన్విపై కోతులు స్వైర్యవిహారం చేసి తీవ్రంగా గాయపర్చాయి. కోతుల బెడదను ప్రభుత్వం నివారించాలని కోరుతున్నారు.

మండల కమిటీ ఎన్నిక



జఫర్‌గఢ్: మండల కేంద్రంలో విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వడ్లకొండ సాయి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా ముచ్చ సుధాకర్‌రెడ్డి, కార్యదర్శిగా కత్తుల రాజు, పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కొడకండ్ల మండల పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా నర్సయ్య



కొడకండ్ల: విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడిగా ఏడునూతుల గ్రామానికి చెందిన మద్దెబోయిన నర్సయ్య ఏకగ్రీవంగా ఎనినకయ్యాడు. బుధవారం మండలకేంద్రంలో గ్రామాల పాల ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులంతా సమావేశమై మండల అధ్యక్షుడిగా నర్సయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్న అధ్యక్షులకు నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తానని అన్నారు.

పాలకుర్తి మండల అధ్యక్షుడిగా మల్లారెడ్డి



పాలకుర్తి టౌన్: పాల ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బోరెడ్డి మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో పాల ఉత్పత్తిదారుల సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాక్షుడిగా మస్కు సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కర్ర భాస్కర్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బిఎంసీయు పరిధిలో ఉన్న పాల కేంద్రం సొసైటీ గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

వేడుకగా నవరాత్రి ఉత్సవాలు



స్టేషన్‌ఘన్‌పూర్: పూజలో సీఐ తదితరులు



రఘునాథపల్లి: పూజలో పాల్గొన్న ఎస్సై తదితరులు



కొడకండ్ల: ఝాన్సీరెడ్డిని సన్మానిస్తున్న మహిళలు



నర్మెట: వెల్దండలో హోమం చేస్తున్న భక్తులు



దేవరుప్పుల: నిర్మాలలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం



పాలకుర్తి టౌన్ దర్దేపల్లిలో అన్నదానంలో భక్తులు



జనగామ రూరల్: పూజలో పాల్గొన్న అన్న దాతలు

స్టేషన్‌ఘన్‌పూర్: గణపతి నవరాత్రి ఉత్సవాలు స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకగా కొనసాగుతున్నాయి. ఐదో రోజైన బుధవారం ఘన్‌పూర్‌లో మాగార్డెన్ ఫంక్షన్‌హాల్ సమీపాన లక్ష్మీగణపతి పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వర మండపంలో సీఐ జి.వేణు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం వ్యాపారవేత్త కొత్తపల్లి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, దుర్గారాం దంపతుల ఆధ్వర్యంలో, శివునిపల్లి బరోడాబ్యాంకు వద్ద గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సీఐ ప్రారంభించారు.

దైవారాధనతో మానసిక ప్రశాంతత

కొడకండ్ల: ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని, దైవారాధనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు గిర్నితండా, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాల్లో ఆమె పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొడకండ్లలో మహిళలు ఆమెను ఘనంగా సన్మానించారు.

వెల్దండలో గణపతి హోమం

నర్మెట: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండలంలోని వెల్దండ శివాలయం ఆవరణలో యంగ్ స్టార్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

రఘునాథపల్లి: ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.

అన్నదానం

లింగాలఘణపురం: మండల కేంద్రంలో ఇందిరమ్మ బొమ్మ వద్ద యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద మంగళవారం రాత్రి భక్తులకు ప్యాట రవి అన్నదానం ఏర్పాటు చేశారు. యూత్ అధ్యక్షుడు బొంకూరి రమేశ్, సభ్యులు పాల్గొన్నారు.

గుండ్లగడ్డలో..

జనగామ రూరల్: పట్టణంలోని 28 వార్డులో గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి మంటపం వద్ద గణేశ్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఎనగందుల శ్రీనివాస్ ,రాజు, శ్రీలత, భూమిక, స్వప్నిక, గుజనేని త్రియంబకేష్ చెర్రోజు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని గౌడ కాలనీ, సోమేశ్వర ఆలయ విఘ్నరాజా ఉత్సవ కమిటీ, దర్దేపల్లి దండెమ్మతల్లి యూత్ ఆధ్వర్యంలో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ఎడవెల్లి పుష్పలత సోమమల్లయ్య, మాజీ సర్పంచ్ యాకంతారావు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ



చిల్పూరు: రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిల్పూరు: మండలంలో రుణమాఫీ కాని అర్హులైన రైతులందరికీ త్వరలోనే రుణమాఫీ చేయిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రుణమాఫీ కాని రైతులు బుధవారం హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆయన నివాసంలో కలిసి మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు పరిధిలోని చాలా మందికి బ్యాంకు అధికారుల తప్పిదం వలన రుణమాఫీ కాలేదని విన్నవించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులందరికి మాఫీ చేయిస్తానని, ఈవిషయంలో ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ఆందోళన చెందవద్దని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పోలేపల్లి రంజిత్‌రెడ్డి, పొన్నం శ్రీనివాస్, రంగు రమేష్, ఏదునూరి రవీందర్, కొయ్యడ రాందాసు, చల్లా రాజమహేందర్‌రెడ్డి, కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు రైతులు ఉన్నారు.

తెగిన కల్వర్టులకు మరమ్మతు చేయించండి

ఇటీవల భారీ వర్షాలకు చిల్పూరు మండలంలోని గ్రామాల్లో రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రోడ్లు, కల్వర్టులు తెగిపోయినందున వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని మండల నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను వేర్వేరుగా కలిసి విన్నవించారు. ఎడవెల్లి మల్లారెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి,కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, నామాల ఊరడి సతీష్, మల్లేషం, వెంకటేశ్వర్లు, రాజు, సాంబారి రాజేశ్వర్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి

రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లిలో నెలకొన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబుతో కలిసి హనుమకొండలో ఎమ్మెల్యే, ఎంపీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కోళ్ల రవిగౌడ్, తూరుగొండ స్వామి, నామాల బుచ్చయ్య, తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, దేవేందర్ రెడ్డి, నీల ఆగయ్య, కుర్ర రాజుగౌడ్, నిమ్మ రాంరెడ్డి, మల్లారెడ్డి, వీరారెడ్డి, వేణు, పరశురాములు, చంద్రారెడ్డి, వెంకటయ్య, కృష్ణ తదితరులు ఉన్నారు.

గణనాథులకు తప్పని వానరాల బెడద



పొంనూర్ గ్రామంలో గణనాథుడి మండపానికి ఏర్పాటు చేసిన వల

స్టేషన్‌ఘన్‌పూర్: ఆది దేవుడైన గణపతి విగ్రహాలకు కోతుల బెడద తప్పడం లేదు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే మండలంలోని నమిలిగొండ, పొంనూర్, కొత్తపల్లి, తాటికొండ, మీదికొండ, జిట్టెగూడెం, అక్కపెల్లిగూడెం, కోమటిగూడెం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద కోతుల బెడద తీవ్రంగా ఉంది. గణనాథుల విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన లడ్డు, పండ్లు ఇతర ప్రసాదాలు, వస్తువుల రక్షణ కోసం పలు గ్రామాల్లో మండపాలకు మధ్యాహ్న సమయంలో వలలను ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం, రాత్రి సమయాల్లో పూజలు పూర్తయ్యాక మండపాల ముందు భాగంలో పరదాలు, వలలు ఏర్పాటు చేసి కోతుల సమస్య నుంచి రక్షిస్తున్నారు. ఏది ఏమైనా గణనాథుడికి సైతం కోతుల సమస్య తప్పడం లేదు.

ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనం జరుపుకోవాలి



పాలకుర్తి: కుంటను పరిశీలిస్తున్న ఏసీపీ, తహసీల్దార్, ఎస్సై

పాలకుర్తి టౌన్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 16 నిర్వహించే గణేశ్ నిమజ్జనాలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రశాంతంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోతోపాటు దర్దేపల్లి, చెరువులు, కుంటలను తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్సై మెడెం సాయి ప్రసన్నకుమార్‌తో కలిసి పరిశీలించారు. ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: గ్రామాల్లో వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా చేయాలని నర్మెట సీఐ సాయి రమణ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని చెరువులను బుధవారం సీఐ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవ రాత్రులు పూర్తి అయిన వెంటనే విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. నయాబ్ తహసీల్దార్ ఫణికిషోర్, ఎస్సై కంకల సతీష్‌కుమార్, ఎంపీడీఓ మల్లికార్జున్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో చిన్నారుల సంఖ్య పెంచాలి



బచ్చన్నపేట: మాట్లాడుతున్న సీడీపీఓ రమాదేవి



రఘునాథపల్లి: అంగన్‌వాడీ టీచర్‌కు సూచనలు చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

బచ్చన్నపేట: గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులు వచ్చేలా చూసి వారి సంఖ్యను పెంచాలని ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు, ఆహార పదార్థాలు, రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ రామానుజాచారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, ఏఎన్ఎం జ్యోతి, వైద్యులు ఝాన్సీ, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, ప్రేమలత ఆశలు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సరైన ఎదుగుదల

రఘునాథపల్లి: చిన్న వయస్సులోనే పిల్లలకు మంచి పోషకాహారం అందిస్తేనే సరైన ఎదుగుదల ఉంటుందని రఘునాథపల్లి ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని కోమల్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, అంగన్‌వాడీలో కొనసాగుతున్న పోషణమాసంపై ఆరా తీశారు. చిన్నారుల్లో లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహారం అందేలా చూడాలన్నారు. పిల్లల్లో వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉండక పోవడం లాంటివి గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. అదే విదంగా గోవర్ధనగిరి హైస్కూల్‌ను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

కొనసాగుతున్న పోషణ మాసోత్సవం

నర్మెట: పౌష్టికాహారంతోనే రోగనిరోధక శక్తి పెరిగి పిల్లల్లో ఎదుగుదల ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.సునితాదేవి అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా మండలంలోని హన్మంతాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లులు, గర్భిణులు, బాలింతలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కథల పుస్తకాలు, చిత్రాల కార్డుల సహాయంతో ప్రీస్కూల్ పిల్లలను మాట్లాడించారు. గర్భిణులు బాలింతలు తల్లులు వారిపిల్లలు కేంద్రంలో అందించే పౌష్టికాహారాలను తీసుకోవాలని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని ఈసందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అంగన్‌వాడీ టీచర్స్ ఎ. సంధ్యారాణి, బి. మమత తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఎదుగుదలపై జాగ్రత్తలు తీసుకోవాలి

జఫర్‌గఢ్: పిల్లల ఎదుగుదలపై తల్లులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ టి.అనిత అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ అంగన్‌వాడీ 2 సెంటర్‌తో పాటు కోనాయిచలం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, పిల్లలచే ప్రతిజ్ఞ చేయించడంతో పాటు పిల్లల ఎత్తు, బరువు చూశారు. అంగన్‌వాడీ టీచర్లు మచ్చ శారద, ఉపేంద్ర, గీతారాణితో పాటు ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

కమ్మరిపేట, అంకుషాపూర్‌లో..

తరిగొప్పుల: మండలకేంద్రం కమ్మరిపేట, అంకుషాపూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ రంగమ్మ, ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, డాక్టర్ రాగలత హాజరై గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రీస్కూల్ పిల్లలకు ఎత్తు, బరువు, చుట్టు కొలతలు తీసుకున్నారు.పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి,హెల్త్ సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్ వనిత,సంతోష,ఆండాలు,లక్ష్మి, వినోద, రాధా, ఉమాదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అన్నప్రాసన

జనగామ రూరల్: పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇండస్ట్రీయల్ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌లో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.వసంత, కార్యదర్శి మనోహర్, టీచర్లు దడిగే పద్మ, అనిత, అంజమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

దేవరుప్పుల: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, సావిత్రి సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా సీతారాంపురం, దేవునిగుట్టతండా తదితర గ్రామాల్లో పౌష్టికాహారం, రీడింగ్ పుస్తకాలను ఆవిష్కరించి అవగాహన కల్పించారు. డాక్టర్ రజనీకాంత్, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతాంగ పోరాట చరిత్రను ఎలుగెత్తి చాటుదాం..



మాట్లాడుతున్న సదానందం

దేవరుప్పుల: నిజాం సర్కార్ నుంచి విముక్తి పొందేందుకు కొనసాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ఎలుగెతి చాటుదామని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు గడ్డం సదానందం పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సాయుధ పోరాటం నిజాం ప్రభువుకు, వాడి తాబేదారులైన జమీం దారులు, భూస్వాములకు వ్యతిరేకంగా వీరోచితంగా జరిగిన ప్రజల సాయుధ పోరాటాన్ని బీజేపీ హిందూ ముస్లింల మధ్య సంఘర్షణగా వక్రీకరించడం సిగ్గుచేటన్నారు. వీర తెలంగాణ పోరాటంలో,షేక్ బందగి, దొడ్డి కొమురయ్య, నల్లా నర్సింహ్ములు, చిట్యాల ఐలమ్మ,దేవులపల్లి వెంకటేశ్వర రావు, భీమిరెడ్డి నర్సింహా రెడ్డి, ఆరుట్ల రామచంద్రా రెడ్డి, గంగవరపు శ్రీనివాస రావు, షోయబుల్లాఖాన్, చిర్రా చిన్నమల్సూరు, పెద్ద మల్సూరు ఇలా ఎందరో ఆ పోరాటంలో త్యాగధనుల త్యాగాన్ని గుర్తుచేశారు. ప్రజల ఐక్యతతో సాగిన విరోచిత పోరాటాన్ని ఎత్తి పట్టాలని, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు తెలంగాణ ప్రజల సాయుధ పోరాటాన్ని కీర్తిస్తూ ప్రజల ఐక్యతను చాటుతూ రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వ హిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు 13వ తేదీన కడివెండిలో దొడ్డి కొమరయ్య స్తూపం వద్ద, కామారెడ్డి గూడెం షేక్ బందగీ స్తూపంల వద్ద నివాళిసభ నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట హసన్, బి.శ్రీను, అశోక్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూరు: ఎన్పీడీసీఎల్ ఘన్‌పూర్ డీఈఈగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం గణేశ్‌ను పద్మశాలి సంఘం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. స్థానిక డీఈఈ కార్యాయలంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి మాట్లాడుతూ పద్మశాలి కులస్తుడైన గణేశ్ డీఈఈగా రావడం సంతోషకరమన్నారు. పద్మశాలీలు ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. నాయకులు గజ్జెల దామోదర్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, నాగభూషణం పాల్గొన్నారు.

నివాళి



చల్లా శశిరేఖ (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకురాలు చల్లా శశిరేఖ(80) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతిచెందింది. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు తాటికొండ గ్రామంలో ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీకి చేసిన సేవలు, త్యాగాలు, నిబద్ధతను కొనియాడారు. శశిరేఖమ్మ మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కావటి యాదగిరి, యూనుస్, సుగుణమ్మ, జనార్దన్, జిల్లా కార్యవర్గ సభ్యులు చొప్పరి సోమయ్య, నాగరాజు, తోట రమేష్, పైస రాములు, ఎండీ రహ్మతుల్లా, జువారి రమేష్ తదితరులు ఉన్నారు.

సంతాపం

సీపీఎం సీనియర్ నాయకురాలు శశిరేఖమ్మ మృతిపట్ల మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు.

సంక్షిప్త సమాచారం

పొంచి ఉన్న ప్రమాదం



కుంగిన రోడ్డు, రోడ్డు కింది నుంచి ప్రవహిస్తున్న నీరు

నర్మెట: వెల్దండ నుంచి మండల కేంద్రానికి గల ప్రధాన రహదారి వెల్దండ చెరువు మత్తడి సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురై ప్రమాదకంగా మారింది. పగలు రాత్రి రద్దీగా ఉండే దారి కుంగి కోతకు గురికావడంతో ఎప్పుడు కూలుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్యశిబిరం



లింగాలఘణపురం: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో మండలంలోని నవాబుపేటలో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు బుధవారం వైద్యశిబిరం నిర్వహించి 80 మందికి వైద్య పరీక్షలు చేశారు. అదేవిధంగా అనుమానంగా ఉన్న 10 మంది రక్తనమూనాలు సేకరించారు. డాక్టర్ రవితేజ, సుష్మిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన పోలేపల్లి రఘుపతిరెడ్డి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ నాయకుడు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 40,500 చెక్కును బుధవారం బాధిత కుటుంబానికి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నం మాధవరెడ్డి, అలుగు అశోక్, మేడ్చర్ల రమేష్, చొప్పరి రాజు, వేముల రవి, కర్ణకంటి శ్రీను, పాశికంటి అంబిత్ అందజేశారు.

జమ, ఖర్చులు రికార్డుల్లో రాయాలి



బచ్చన్నపేట: గ్రామాల్లో పన్నులు వసూలు చేసి జీపీ రికార్డుల్లో జమ, ఖర్చులను పంచాయతీ కార్యదర్శులు తప్పకుండా రాయాలని ఎంపీడీఓ మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండలంలోని కొడవటూర్‌లో జీపీ రికార్డులను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. గ్రామస్తులు ఇళ్లలోని చెత్తను ఆరుబయట పడవేయకుండా జీపీ ట్రాక్టర్లలో వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి బ్యంగి రూపాచైతన్య, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

హర్షం

పాలకుర్తి టౌన్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పేరును మహిళా విశ్వవిద్యాలయానికి పెడుతామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని పాలకుర్తిలోని సోమనాథ కళాపీఠం బుధవారం ఒక ప్రకటనలో స్వాగతించింది. ఇదే స్ఫూర్తితో తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి, సామాజిక విప్లవ కవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళాపీఠం బాధ్యులు వీరమనేని వెంకటేశ్వర్‌రావు, శంకరమంచి శ్యాం ప్రసాద్, రాపోలు సత్యనారాయణ కోరారు. కమిటీ సభ్యులు మార్గం లక్ష్మీనారాయణ, ఇమ్మడి దామోదర్, జక్కుల రవీందర్, మామిండ్ల రమేష్‌రాజా, రాపాక విజయ్, రమేష్, వేణుగోపాల్,వెంకటేశ్వర్లు, మెర్గు మధు, సాంబయ్య, గూడూరు లెనిన్ ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థిని చదువుకు ఆర్థికసాయం



చిల్పూరు: పేద విద్యార్థి ఇట్టబోయిన అమూల్య చదువుకు అండగా నిలిచారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఇట్టబోయిన రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈక్రమంలో అమూల్య కాలేజీ ఫీజు చెల్లించలేక ఇంటివద్దే ఉంటున్న విషయాన్ని నాయకుల ద్వారా తెలుసుకున్న శ్రీహరి బుధవారం ఆమెకు హనుమకొండలో ఆర్థిక సాయం అందజేశారు. మారబోయిన ఎల్లయ్య, బుచ్చి రాములు, పులికాసి రాజయ్య, జక్కుల వీరయ్య, కొండ తిరుపతి తదితరులు ఉన్నారు.